

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ
గోదావరి జిల్లా

శనివారం, 16 ఆగస్టు 2025

8 పేజీలు


### రాష్ట్రానికి జీవనాడి

# పోలవరం నిర్మాణానికి ప్రాధాన్యత







- ఏలూరులో ఘనంగా 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి పార్థసారథి

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంతృప్తికరంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ కూటమి ప్రభుత్వంసుపరిపాలన అందిస్తున్నదని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచారపౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో శుక్రవారం 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈసందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి స్వీకరించారు.ఈసందర్భంగా మంత్రి పార్థ సారధి మాట్లాడుతూ భారతావనికి స్వేచ్ఛా, స్వాతంత్రాలు అందించిన మహానీయులను స్వాతంత్రసమరయోధుల త్యాగాలను స్మరించు కోవలసిన బాధ్యతపై మనందరిపై ఉందన్నారు. వారి కలలను సాకారం చేసేందుకు మన మంతా కలిసికట్టుగా ముందుకు సాగాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలకు అంకురార్పణ చేసిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం

- తరువాయి 2లో..

### వాగ్దానాలన్నీ అమలుపరుస్తున్న

# కూటమి ప్రభుత్వం





**ఉండి,మేజర్‌న్యూస్ :** అప్పుల ఊబిలో ఉన్న ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలుపరుస్తు నేడు మహిళలకు శ్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం అందించిన కూటమి ప్రభుత్వానికి మహిళలు రుణపడి ఉంటారని ఆకివీడు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జనసేన సీనియర్ నాయకురాలు గవరలక్ష్మి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు బొచ్చు సరళ అన్నారు. ఆకివీడు దుంప గడపలో ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించాలన్న మహిళలకు సంక్షేమ ఫలాలు అందించాలన్న కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని వారు తెలిపారు.అనంతరం ఆంధ్ర ప్రదేశ్ ఉపసభాపతి

- తరువాయి 2లో..

### మహిళా పక్షపాతి

# సిఎం చంద్రబాబు

- పండుగ వాతావరణంలో స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రారంభం
- మంత్రి పార్థసారధి,ఎమ్మెల్యేలు బడేటి,చింతమనేని, కామినేని,పత్సమట్ల ,సొంగా,జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి,జడ్‌పి చైర్ పర్సన్ పద్మశ్రీ, ఆర్.టి.సి.జోనల్ చైర్మన్ అప్పలనాయుడు





**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు ఆర్.టి.సి. కొత్త బస్టాండ్‌లో పండుగ వాతావరణంలో స్త్రీశక్తి ఉచిత బస్సు పథకం ప్రారంభమైయింది.శుక్రవారం సాయంత్రం రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, స్త్రీశక్తి ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించారు.నూజివీడు వెళ్లే బస్సులో మంత్రి ప్రయాణం చేశారు.అదే విధంగా జిల్లాలోని ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు, కైకలూరు,చింతలపూడి, నియోజకవర్గాలకు సంబంధించిన బస్సులను కూడా ఆయా ఎమ్మెల్యేలు ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళా పక్షపాతని పేర్కొన్నారు.అన్ని వయస్సుల మహిళలు దీనికి అర్హులేనని, ఇందులో అనర్హులంటూ ఎవరూ లేరన్నారు. ముందుగా జిల్లాలవరకే ఈ పథకాన్ని అమలు చేయాలని అనుకున్నారని అయితే యువనేత నారా లోకేష్ బాబు పట్టుదలతో ఈ పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం సంక్షేమానికి మేమే ఆధ్యులమని

- తరువాయి 2లో..

## మెగాస్టార్‌కు ఫోటో బహుకరించిన జనసేన నేత శ్రీనివాస్ కుమార్తె



**హైదరాబాద్/నరసాపురం రూరల్,మేజర్‌న్యూస్:** మెగాస్టార్ చిరంజీవి ఫోటోను స్వహస్తాలతో తయారుచేసి ఆయనకు బహుమతిగా అందించింది చిన్నారి లిఖిత. మండలంలోని కొప్పరు గ్రామానికి చెందిన జనసేన నాయకులు పోలిశెట్టి శ్రీనివాస్ కుమార్తెకు మెగాస్టార్ అంటే ఎంతో అభిమానం. ఆఅభిమానంతో చిరంజీవి చిత్రపటాన్ని గీసి ఆయనకు బహుకరించాలని అనుకున్నారు. శుక్రవారం హైదరాబాదులోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్ దగ్గర ఆయనను కలిసి ఫోటో అందజేసింది. ఆ చిత్రాన్ని చూసిన మెగాస్టార్ ఎంతో సంతోషించారని శ్రీనివాస్ తెలిపారు.

### ఆర్థిక అసమానతలు లేని

# సమాజ నిర్మాణానికి సమిష్టిగా కృషి







- వైభవంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి డా.నిమ్మల రామానాయుడు

**భీమవరం,మేజర్‌న్యూస్ :** భీమవరం కలెక్టరేట్ మైదానంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ముఖ్య అతిధిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు.పరేడ్ కమాండర్ ఆధ్వర్యంలోని పోలీసుదళం మంత్రికి సెల్యూట్ సమర్పించగా,బ్యాండ్ బృందం జాతీయ

- తరువాయి 2లో..

# రాష్ట్రానికి జీవనాడి పోలవరం నిర్మాణానికి ప్రాధాన్యత

**మొదటిపేజి తరువాయి**

ప్రజల ఆకాంక్షలకు అను గుణంగా సుపరిపాలనను అందిస్తున్నదన్నారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తిచేసేందుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ హామీలను నెరవేరుస్తూ ప్రజాసంక్షేమపాలనను అందిస్తు న్నామన్నారు. జీరో పావర్టీ కోసం అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. జిల్లాలో 5 మోడల్ సోలార్ గ్రామాలను గుర్తించడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి కుసుమ పథకంలో భాగంగా ద్వారకాతిరుమల మండలం జి.కొత్తపల్లి గ్రామంలో పైలట్ ప్రాజెక్ట్ కింద 115 ఎకరాలలో 750 కిలోవాట్ల సోలార్ ప్లాంట్ నిర్మిస్తున్నామన్నారు. జిల్లాలో 2982 ఆక్వా రైతులకు రూ.52 కోట్లు విద్యుత్ రాయితీ అందించామన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పేదల వైద్య అవసరాల కోసం 400కోట్లరూపాయలు అందించామన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కింద జిల్లాలో 2, 61, 592 మందికి ప్రతీ నెల 114.25 కోట్ల రూపాయలు పెన్షన్లుగా అందిస్తున్నామన్నారు. ఆగస్టు నెలలో కొత్తగా 4వేల 358 పెన్షన్లు మంజూరు చేశామన్నారు. 2,253 డ్వాక్రా గ్రూపులకు 194 కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజి రుణాలు అందించామన్నారు. స్త్రీ నిధి కింద 58 కోట్ల రూపాయలు, ఉన్నతి కింద 10 కోట్ల రూపాయలు అందించామన్నారు. జిల్లాలో ప్రభుత్వ సాంఘిక వసతి గృహాలను రూ.5.73 కోట్లతో అభివృద్ధి పరుస్తున్నామన్నారు. పారిశ్రామికాభివృద్ధిలో భాగంగా జిల్లాలో ప్రతీ నియోజకవర్గంలో ఎంఎస్ఎం ఈ పార్కులు ఏర్పాటుచేసే పనులు చురుకుగా సాగుతున్నాయన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో ఇప్పటివరకు 38 వేల 909 ఫిర్యాదులు నమోదుకాగా, వాటిలో ఇంతవరకు 35, 997 ఫిర్యాదులు పరిష్కరించామన్నారు. దేశంలోనే తొలిసారిగా మన రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పాలనను మరింత చేరువ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి0, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.పీఎస్.. కిషోర్, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖజిల్లాఅధికారులు,స్వచ్ఛంద ప్రతినిధులు,ప్రభృతులు పాల్గొన్నారు.

# నవజ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం



ఇరగవరం,మేజర్‌న్యూస్ :ఎందరో మహానుభావుల త్యాగఫలమే భారత స్వాతంత్ర్యం అని కంతేరు ప్రాథమిక సహకార పరపతి సంఘం చైర్ పర్సన్ ఘంటా శ్రీనివాసరావు అన్నారు.శుక్రవారం మండలంలోని కత్తవ-పాడు నవజ్యోతి యువ జన సంఘం ఏర్పాటు చేసిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కత్తవ-పాడు సర్పంచ్ మామిడి ఫణింద్ర వర ప్రసాదిని జాతీయ పతకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేసారు. మాజీ ఎంపిటీసీ సభ్యులు,ప్రముఖ రాజకీయ విశ్లేషకులు దాయం ప్రభాకరావు (చిన్నారావు) మాట్లాడుతూ మన జాతి స్వేచ్ఛగా వేడుకలు జరుపుకోవడానికి వెనక ఏందరో ప్రాణ త్యాగాలను ఫలితే అన్నారు. దేశం అభివృద్ధికి చదువే మార్గమన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఘంటా శ్రీనివాసరరావు(కేబుల్ శ్రీను),మల్లిడి శ్రీను,బండి నాగబాబు,సాక సురేష్,ఇంటి తాతాజీ, దాయం వెంకన్న(యేసేబు) ఘంటా సత్యనారాయణ, మురాల కొండయ్య,జవ్వాది ధని,పాతగొలుసు శ్రీను, మట్టా శ్రీను, మురాల నర్సింహామూర్తి, ఆకుల శ్రీను,పీతల రామకృష్ణ, పోలుకొండ అప్పలస్వామి, దాయం విజయ్ కుమార్ (పండు) పీతల సుబ్బారావు,దాయం అబ్రహం, పీతల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల లక్ష్మీనారాయణ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** స్థానిక 17వ వార్డు, విశ్వదుర్గేశ్వరి పేటలో గొర్రెల లక్ష్మీనారాయణ ప్రాథమిక పాఠశాల నందు స్వాతంత్ర దినోత్సవ వేడుకలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ,పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్.ఈ సందర్భంగా మహనీయుల గురించి విద్యార్థులకు తెలియజేశారు. జెండా ఆవిష్కరించి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం పిల్లలకు చాక్లెట్లు, బిస్కెట్లు పంచడం జరిగింది. వార్డు ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

# ఆర్థిక అసమానతలు లేని సమాజ నిర్మాణానికి సమిష్టిగా కృషి

**మొదటిపేజి తరువాయి**

గీతాన్ని ఆలపించింది. పరేడ్ కమాండర్ స్వాగతం మేరకు ప్రత్యేక వాహనంలో పరేడ్ మైదానాన్ని సందర్శించి పోలీసు దళాల నుంచి గౌరవ వందనాన్ని మంత్రి స్వీకరించారు. అనంతరం అతిథి సభా వేదిక వద్దకు చేరుకొని జిల్లాలో వివిధ శాఖలు సాధించిన ప్రగతి, ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలను ఉద్దేశించి సందేశాన్ని ఇచ్చారు.ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులను పూలమాల,దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. అలాంటి వారిలో మన తెలుగు బిడ్డ మన జిల్లా వాసి అల్లూరి సీతారామరాజు దగ్గర నుంచి ఉద్దరాజు రామరాజు,రుక్మిణి లక్ష్మీపతి,పసల అంజిలక్ష్మి ఇలాంటి ఎందరో త్యాగధనులతో కూడిన మన పశ్చిమగోదావరి జిల్లా స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రత్యేక స్థానం కలిగి ఉందన్నారు. ఈ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వారందరినీ గుర్తుకు చేసుకోవడం నా బాధ్యతగా భావిస్తూ స్వాతంత్రోద్యమ వీరులకు నమస్సుమాంజలి, అధికారులకు నా నమస్కారాలు అందిస్తున్నానని తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా అంటే మంచికి, మర్యాదలకు, ప్రశాంతతకు మారుపేరు అన్నారు. దాహం వేస్తుందని మంచినీళ్లు అడిగితే, చల్లని మజ్జిగ ఇచ్చి పంపించే మంచి సాంప్రదాయం ఉన్న జిల్లా మన పశ్చిమగోదావరి జిల్లా. 2014-19 నందు ఒకానొక సందర్భంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా పోలీస్ స్టేషన్ లు కూడా అవసరం లేని జిల్లా అని కొనియాడారు. ఇటువంటి జిల్లా నుండి మంత్రిగా ప్రాతినిధ్యం వహించడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. సంపన్న కుటుంబాలు అట్టడుగు ఉన్న పేద వర్గాలకు చేయూతనివ్వడమే ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 2021 మంది మార్గదర్శిలు రిజిస్టర్ చేసుకొని 49,951 బంగారు కుటుంబాలలో 37,128 కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందన్నారు

- ప్రశంసా పత్రాలను ప్రధానం చేసిన మంత్రి -మంత్రి రామానాయుడు జిల్లాలో వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి మంత్రి ప్రశంసా పత్రాలు అందజేశారు. స్వచ్ఛంద సంస్థలకు, సాంస్కృతిక బృందాలకు మంత్రి అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ వేడుకల్లో రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు, తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ అడిషనల్ ఎస్పీ యు.భీమారావు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు, పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ఉండి,మేజర్‌న్యూస్ : ఉండి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్,సిబ్బంది ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. జాతీయ జెండాను సబ్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ నశీరుల్లా ఆవిష్కరించారు. విద్యార్థినీ విద్యార్థులు దేశభక్తి గీతాలను ఆలపించారు జాతీయతా భావాన్ని పెంపొందించే విధంగా విద్యార్థులతో పాటు స్టేషన్ సిబ్బంది ముక్త కంఠంతో దేశభక్తిని చాటారు. దేశం కోసం అమరులైన అనేకమంది జాతీయ నాయకులను స్ఫురించుకొని వారి స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్తామని సేవలను నిరంతరం స్మరణ చేసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉండి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ నశీరుల్లా. అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్. మోహన్ రావురావు. సిబ్బంది భాగ్యరాజు. కుమార్. వెంకటరత్నం.డ్రైవర్ నవీన్. మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వాగ్దానాలన్నీ అమలుపరుస్తున్న కూటమి ప్రభుత్వం

**మొదటిపేజి తరువాయి**

ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు,ఏఐఐసి చైర్మన్ మంతెన రామరాజు జెండాను ఊపి ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించారు.ఆకివీడు నుండి ఉండి కలిదిండి రామచంద్రరాజు పార్క్ వద్దకు వచ్చి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళా పక్షపాతి సిఎం చంద్రబాబు

**మొదటిపేజి తరువాయి**

గొప్పలు చెప్పిందని,సంపూర్ణ మధ్యపాన నిషేదమని చెప్పి కల్తీమద్యం తీసుకువచ్చి మహిళల మంగళ సూత్రాలు తెంచారన్నారు.కూటమికి అందించిన విజయాన్ని బాధ్యతగా బావించి పనిచేస్తున్నామన్నారు.ప్రతిరోజు 35 వేల మంది మహిళలు జిల్లాలో ప్రయాణిస్తారన్నారు. ఉచిత బస్సు ప్రయాణంచేస్తున్నారనే చులకన భావన సిబ్బందిలో ఎంతమాత్రం ఉండకూడదని ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా మెలగాలని ఆర్.టి.సి. సిబ్బందికి ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ స్త్రీశక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. జిల్లాలో 190 బస్సులలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందించే అవకాశం ఉందన్నారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు కేవలం ఆధారం కార్డు లేదా రాష్ట్ర ప్రభుత్వం చే జారీ చేయబడిన గుర్తింపు కార్డులతో ప్రయాణం చేయవచ్చన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి) మాట్లాడుతూ మహిళల సంక్షేమం టిడిపితోనే మొదలైయిందన్నారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు మహిళలకిచ్చిన హామీని నిలబెట్టుకుని స్త్రీశక్తి ద్వారా ఉచిత బస్సు సౌకర్యం ప్రభుత్వం కల్పించిందన్నారు. తమ నియోజకవర్గంలో పాత సర్వీసులను పునరుద్ధరించాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో పాల్గొన్నజెడ్పి చైర్ పర్సన్ ఘంగా పద్మశ్రీ, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్, నగర మేయర్ నూర్జహాన్ పెదబాబు,ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, విజయవాడ ఆర్.టి.సి. రీజనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు తదితరులు ప్రసంగించారు.ఏలూరులో మహిళల ఉచిత బస్సును దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్వయంగా డ్రైవింగ్ చేసి అందరిలో ఉత్సాహాన్ని నింపారు. అదే విధంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఉచిత ప్రయాణానికి జీరో ఫేర్ టిక్కెట్ తీసుకుని బస్సులో ప్రయాణం చేశారు.రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి నూజివీడు బస్సులో మహిళలతోపాటు ప్రయాణం చేసివారి అభిప్రాయం తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెదిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్లపల్లి పార్ధసారధి, షెడ్యూ ల్ కులాల ఆర్థిక సంస్థ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, జిల్లా ప్రజారవాణా అధికారి షబ్నమ్, ఆర్.టి.సి. డిఎం బి. వాణి, డిఎస్పీ శ్రావణ్‌కుమార్,రవాణా,ఆర్.టి.సి.అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**

**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:**మండలంలోని 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో శుక్రవారం ఘనంగా జరిగాయి. బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే చిర్రి బాలరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తాటాకులగూడెం ఎంపీపీ స్కూల్లో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పోచమ్మ, తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఉదయ్ కుమార్ జీలుగుమిల్లి ఎంపీపీ పాఠశాలలో స్థల దాత చాట్రాతి భవాని శేఖర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జీలుగుమిల్లి సర్కిల్ కార్యాలయం వద్ద సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. వెంకటేశ్వరరావు సబ్ ఇన్స్పెక్టర్ విక్రాంత్ కుమార్ పోలీస్ సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలర్పించిన దేశ నాయకులు స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భగత్ సింగ్, అల్లూరి త్యాగాలను మర్చిపోకూడదన్నారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వసంతరావు, ఇన్చార్జి ఎంపీడీవో నిఖిల్ చరణ్, ఎంఈఓ శ్రీనివాసరావు, నాలి శ్రీనివాస్, జాల సీతారాముడు, రాయి సుబ్బారావు, తాటాకులగూడెం సర్పంచ్ వనమా రాంబాబు, జీలుగుమిల్లి సర్పంచ్ చిర్రి జగదాంబ, కొప్పుల సత్యనారాయణ, సుంకవల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

## బాగా చదువుకునే విద్యార్థులకు దాతల ప్రోత్సాహం




**పాలకోడెరు, మేజర్ న్యూస్:**బాగా చదువుకునే విద్యార్థులను ప్రోత్సహించే దాతలకు కొదువ లేదని గోరగనమూడి గ్రామ సర్పంచ్ శివాజీరాజు అన్నారు. 79స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక జ్ఞానానంద జిల్లా పరిషత్ హైస్కూల్లో ఆయన జాతీయ జెండా ఆవిష్కరించి అనంతరం జరిగిన సభకు అధ్యక్షత వహించారు. ఈ సభలో 16 మంది విద్యార్థులకు దాతలు, సంస్కృతం ఉపాధ్యాయులు సుబ్బారాయుడు మాస్టర్ జ్ఞాపకార్థం ఆర్థోపెడిక్ వైద్యులు వేణుగోపాల్, బళ్ళ ప్రసాద్,బీజేపీ యువ మోర్చా ఎస్ సి సెల్ అధ్యక్షుడు బి జె పి జిల్లా ఉపాధ్యక్షుడు ఇంజేటి వెంకటేశ్వర్లు, మల్లుల శ్రీను టీచర్లు కలిసి సుమారు 1లక్ష రూపాయలు నగదును బహూకరించారు. పేరెంట్స్ కమిటీ చైర్మన్ పోన్నమండ బాలకృష్ణ ,వైస్ చైర్మన్, ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి లతో కలిసి ప్రతిభావంతులైన విద్యార్థులకు అందజేశారు. పదవ తరగ లో ప్రథమ, ద్వితీయ, తృతీయ, సబ్జెక్టుల వారీగా ప్రతిభను గుర్తించి ఈ నగదు ను బహూకరించారు. అనంతరం పెద్ద పేటలోచైతన్య యువ జన సంఘము అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలి



పాలకోడెరు, మేజర్న్యూస్: ఎందరో మహనీయులు ప్రాణ త్యాగం చేసి సాధించిన దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పైనా ఉందని శృంగవృక్షం ఆర్య వైశ్యసంఘం అధ్యక్షుడు గ్రంధి రాజా అన్నారు. ఆగస్ట్ 15 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం సెక్రెటరీ సోము సాయి రామ కృష్ణ, కోశాధికారి అత్యం వాసు, యానాదిశెట్టి, దినేష్ గుప్తా, పసుమర్తి మాణిక్యాలరావు, కూర్మాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఏవోలు వీరభద్ర రావు, శ్రీనివాస్




**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్:** విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసేవారికి ఉన్నత స్థాయి అధికారులు, ఇతరుల నుండి ప్రశంసలు వస్తూ ఉంటాయి. 79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఏలూరులో జరిగిన కార్యక్రమంలో నర్సాపురం మండల పరిషత్ ఏవో వీరభద్రరావు, మొగల్తూరు మండల పరిషత్ ఏవో శ్రీనివాసలకు గౌరవము లభించింది. జిల్లా పరిషత్ చైర్మన్ గంట పద్మశ్రీ వీరు ఇరువురికి ప్రశంసా పత్రాలు అందజేశారు. మరింత ఉన్నత స్థాయికి అభివృద్ధి కావాలని ఆకాంక్షించారు. ఉత్తమ ఏవోలుగా ప్రకటించి సత్కరించారు. ప్రశంసా పత్రాలు పొందిన ఏవోలను పలువురు ఉద్యోగులు అభినందించారు.

## ఇద్దరు అధికారులకు ఉత్తమ సేవా పురస్కారాలు




**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** ఆగిరిపల్లి మండల పోలీస్ స్టేషన్ ఎస్సై కే.శుభశేకర్, ఆగిరిపల్లి మండల డిఆర్డిఎ సిసి జి. దివ్యకు శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రమైన ఏలూరులో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చే ఉత్తమ సేవా పురస్కార ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వెట్రీసెల్వి, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్,జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

## హీల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు




ఆగిరిపల్లి,మేజర్న్యూస్: మండలంలోని తోటపల్లిలో గల హీల్ స్కూల్లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త బోడేపూడి శివ కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో తడపనేని రమేష్,హీల్ క్యాంపస్ చైర్మన్ పిన్నమనేని ధన ప్రకాష్, సీఈఓ కూరపాటి అజయ్ కుమార్, ప్రిన్సిపల్ వై. లతా చౌదరి, వైస్ ప్రిన్సిపాల్ మిక్కిలినేని హరీష్,తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసీ చైర్మన్‌గా జక్కం ప్రమాణ స్వీకారం



నరసాపురం,మేజర్న్యూస్ :మార్కెట్ యార్డ్ కమిటీచైర్మన్‌గా తెలుగుదేశం పార్టీ నాయకులు జక్కంశ్రీమన్నారాయణ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. పాలకొల్లు నర్సాపురం రోడ్‌లోని ఏఎంసీ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యదర్శి కుక్కల శ్రీనివాస్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. నిరాడంబరంగా, ఆర్భాటం లేకుండా ఈ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల సారధ్యంలో ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, ప్రభుత్వ సలహాదారు యమ్ ఎ షరీఫ్, నియోజకవర్గ ఇన్చార్జి పొత్తూరి రామరాజుల సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన శ్రీమన్నారాయణ ను పలువురు అభినందించారు.

# నరసాపురంలో భారీ ర్యాలీలు





**నరసాపురం,మేజర్న్యూస్:** 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలో భారీ బైక్ ర్యాలీలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ పలుచోట్ల జాతీయ పతా కాలను ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజుల ఆధ్వర్యంలో పట్టణ ప్రధాన వీధులలో ర్యాలీ నిర్వహించారు. గాంధీజీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ జరిగింది. ఉదయం కొత్తపల్లి నివాసం దగ్గర బయలుదేరిన ర్యాలీ ప్రభుత్వ ఆసుపత్రి, పాత బజారు మీదుగా శివాలయం సెంటర్కు చేరుకుని గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి సుబ్బారాయుడు పూలమాలవేసి నివాళులర్పించారు. పలు ప్రభుత్వ కార్యాలయాల్లో 79 వ స్వతంత్ర దినోత్సవాన్ని పరిష్కరించుకొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో దాసి రాజు, మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మైలబత్తుల సోనీ, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఐవివి సత్యనారాయణ,కోర్టు భవనాల సమీపంలో పదవ అదనపు న్యాయమూర్తి వాసంతి, రుస్తుం బాధలోని ఐఎల్‌టిసిలో కన్వీనర్ కలవుకొలను నాగ తులసిరావు పతాకావిష్కరణలు చేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య, జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలు మరువరాదు

– వైసీపీ జిల్లా అధ్యక్షులు ముదునూరి



నరసాపురం, మేజర్ న్యూస్: దేశం కోసం, దేశ భవిష్యత్తు కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను మరువకూడదని వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ లక్షలాదిమంది భారతీయులు దేశ స్వాతంత్రం కోసం జరిగిన సుదీర్ఘ పోరాటంలో ప్రాణాలు అర్పించాలన్నారు. వారి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, ఎంపీపీ మైలబత్తుల సోనీ, వైసీపీ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు చినమిల్లి చంద్రశేఖర్, కేంద్ర పాలక మండలి సభ్యులు పిడి రాజు, జడ్పిటిసిలు బొక్క రాధాకృష్ణ, తిరుమణి బాపూజీ,మాజీ జడ్పిటిసి చాగంటి సత్యనారాయణ, వైసిపి ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెంద్ర వీరన్న, కామన బాల సత్యనారాయణ, కావలి నాని, తిరుమణి రామకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షులు చినమిల్లి చంద్రశేఖర్ హాజరైన వారందరికీ బహుమతులను అందజేశారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

– జాతీయ జెండాను ఎగురవేసిన జిల్లా కలెక్టర్ నాగరాణి



భీమవరం,మేజర్ న్యూస్: భీమవరం కలెక్టరేట్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ముందుగా జిల్లా ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఉన్న జాతిపిత మహాత్మ గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీరించి, జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతోమంది నాయకులు త్యాగ ఫలితంగా స్వాతంత్రం లభించిందని ఈరోజు ఆ మహా నాయకులను స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థినులు జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కలెక్టరేట్ వేడుకలలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులకు, కార్యాలయం సిబ్బందికి, జిల్లా ప్రజలకు,విద్యార్థిని విద్యార్థులకు 79వ స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగలి వెంకటేశ్వర్లు,వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## 50వ రోజుకు చేరిన నిరసన



నర్సాపురం, మేజర్ న్యూస్ :స్థానిక బి జి బి ఎస్ మహిళ కళాశాల ఎదురుగా సిబ్బంది చేపట్టిన నిరసన శుక్రవారంకి 50వ రోజుకు చేరుకుంది.జూన్ 26 నుండి నిరసన తెలుపుతున్నప్పటికీ అధికారులు,యాజమాన్యం స్పందించటం లేదనిఅధ్యాపకులు పిల్లి ఝాన్సీ లక్ష్మి,టి ఎల్ ఎస్ మనోహరి,వి గంగా లక్ష్మి, ఓ జ్యోతి లు తెలిపారు.

## పోలవరం ప్రెస్ క్లబ్‌లో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



పోలవరం,మేజర్‌న్యూస్: పోలవరం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని శుక్రవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సొబ్బన. రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో సభ్యులంతా జాతీయ జెండా ఎగురవేసి, జెండా వందనం చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ, సభ్యులందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. "నేటి స్వాతంత్ర్యో త్సవం ఎందరో త్యాగవీరుల రక్తసాక్షి ఫలితం. ఈ రోజు అమర వీరుల త్యాగాలను స్మరించుకుని, వారి ఆత్మలకు శాంతి కోరుకునే రోజు" అన్నారు. జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య, అశోక చక్ర రూపకల్పన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రచన చేశారని, సర్వమత సౌభ్రాతృత్వానికి అది ప్రతీక అని వివరించారు.ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా జర్నలిస్టులు నైతిక విలువలు పాటిస్తూ, నిస్వార్థంగా సత్యాన్ని ప్రజలకు చేరవేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ అల్లం శ్రీనివాసరావు, దొడ్డి సుధాకర్ రాజు, కార్యదర్శి కందుల రాము, కోశాధికారి తాళ్లపూడి లక్ష్మణరావు, క్రమశిక్షణ కమిటీ సభ్యులు కుంజం రాంబాబు, సభ్యులు కొణతాల. సూరిబాబు, తులసి వెంకట్రావు, షేక్. మహమ్మద్ వలి, సోమరౌతు మల్లికార్జునరావు, అమృతం రామకృష్ణ, షేక్ షహేన్షా భాష, పీతల అర్జున్ రావు, పెనుమిర్చి శ్రీనివాసరావు, కాట్రాజుల రమేష్, పటాన్ కాజా, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సమాచార శాఖ ఉద్యోగి సాయి రవితేజకు ప్రశంసా పత్రం



భీమవరం,మేజర్ న్యూస్: 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరేట్ భీమవరం పెరేడ్ గ్రౌండ్ లో శుక్రవారం సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న పులి సాయిరవితేజ కు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు,జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి చే ప్రశంసా పత్రమును అందుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి టి.నాగేశ్వరరావు, సహాయ పౌర సంబంధాల అధికారి కె.సత్యనారాయణ రాజు, సీనియర్ అసిస్టెంట్ కె.వెంకటేశ్వరరావు, ఆర్.ఎ డి.సోమరాజు, ఫోటోగ్రాఫర్ వై.రత్నాకర్, పి వీరభద్రం, జే.రాజేష్ బాబు అభినందనలు తెలిపారు.

## భావితరాల భవిష్యత్తు కోసం యువత కృషి చేయాలి

సర్పంచ్ భారతి



నరసాపురం రూరల్, మేజర్‌న్యూస్ : దేశంలోని భావితరాల భవిష్యత్తు కోసం యువతరం కృషి చేయాలని, దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల ఆశయాలు నెరవేర్చేందుకు ముందుకు రావాలనివిద్యావేత్త, సర్పంచ్ బందెల భారతి అన్నారు. శుక్రవారం మండలంలోని రుస్తుం బాధ పంచాయతీలో 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆమె ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో సర్పంచ్ భారతి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఎంతోమంది మేధావులు అమరులయ్యారని వారి ఆశయ సాధన కోసం, ఈ దేశాన్ని మరింత ఆర్థికంగా బలోపేతం చేసేందుకు యువతరం ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యడ్లపల్లి కాశీ అన్నపూర్ణ, బందెల రవీంద్ర, తాతాజీ, కార్యదర్శి శేఖర్, జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులతో సచివాలయం, పంచాయతీ, అంగన్వాడి, వైద్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## వరుస విజయాలతో కలిదిండి హై స్కూల్ ప్రతిభ





కలిదిండి/కైకలూరు,మేజర్‌న్యూస్: 79వ స్వాతంత్ర వేడుకలు పురస్కరించుకుని ఏలూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో ఏలూరు జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారులు, ఏలూరు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో కలిదిండి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని ప్రదర్శనలో నాలుగోవ బహుమతి గెలుపొంది తమ ప్రతిభను నిరూపించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చే ప్రశంసా పత్రం, మెమొంటో అంద చేశారు. కలెక్టర్ కే.వెట్రీ సెల్వి, జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండెంట్ సానా వెంకట రామారావు, మీనా సరస్వతి, ప్రిన్సిపాల్ కే.జయ పాండురంగారావు విద్యార్థులను అభినందించారు.

# పీ-4లో దాతలు మార్గదర్శకులు కావాలి

– ఉపకారవేతనాలు అందించిన ఎమ్మెల్యే ఆరిమిల్లి



తణుకు మేజర్ న్యూస్ : రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పీ4 విధానం ద్వారా దాతలు ముందుకు వచ్చి మార్గదర్శకులుగా నిలవాలని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు.కాకతీయ సంఘం, బండా పట్టాభి సంక్షేమ సంఘం సంయుక్తంగా శుక్రవారం తణుకులో ఏర్పాటు చేసిన ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ పాల్గొని మాట్లాడారు. గత 12 ఏళ్లుగా ప్రతి ఏటా ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు సంఘం తరపున ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేయడం అభినందనీయమన్నారు. గత ఏడాది 190 మంది విద్యార్థులకు రూ. 22 లక్షలు అందజేస్తే ప్రస్తుత ఏడాది 215 మంది విద్యార్థులకు రూ. 23.95 లక్షలు అందజేస్తున్నట్లు చెప్పారు.12 ఏళ్ల క్రితం రూ. 75 వేలతో ఈ కార్యక్రమం ప్రారంభించినట్లు చెప్పారు. తణుకు ప్రాంతంలో ఉన్న ఎంతో మంది దాతలు ఈ కార్యక్రమానికి ఆర్థిక సాయం చేయడం అభినందనీ యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభిస్తున్న పీ4 ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకునేందుకు దాతలు ముందుకు వచ్చి మార్గదర్శులుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## టీ నర్సాపురం మండల ప్రధాన సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు స్పందించాలి





**ఎంపీ పుట్టా మహేష్ గారికి ఎమ్మెల్యే చిర్రిబాలరాజు గారికి వినతి పత్రాలు అందజేసిన సామాజిక కార్యకర్త యస్ డి నా సర్ పాషా, గ్రామస్తులు రైతులు**

**టి.నర్సాపురం,మేజర్ న్యూస్ :** టీ నర్సాపురం మండల ప్రధాన సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు స్పందించాలని కోరుతూ టీ నర్సాపురం చెందిన సామాజిక కార్యకర్త యస్ డి నా సర్ పాషా ఆధ్వర్యంలో రైతులు, గ్రామస్తులు శుక్రవారం మండల పరిధిలోని జగ్గవరం గ్రామంలో పర్యటించిన ఎంపీ పుట్టా మహేష్,ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతలపూడి,టీ.నర్సాపురం రోడ్డు ప్రయాణికుల పాలిట నరకప్రాయంగా మారిందని అదేవిధంగా టీ నర్సాపురం మండల రోడ్లు కూడా అధ్వానంగా ఉన్నాయనీ రోడ్ల అభివృద్ధికి తగు చర్ల చేపట్టాలని కోరారు.సూర్యాపేట దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణం కోసం ఈ ప్రాంత ప్రజల త్యాగాలను గుర్తించి టీ నర్సాపురం వద్ద లూప్ లైన్ లేదా సర్వీస్ రోడ్డు కేటాయించాలనీ, రైతుల తోటల్లోకి రహదారి సౌకర్యం కల్పించడానికి తగు చర్యలు చేపట్టాలని కోరారు. సమస్యలు చింతలపూడి టి నరసాపురం ప్రధాన రహదారి అభివృద్ధితో పాటు టీ నర్సాపురం మండల రోడ్లు అభివృద్ధి చేయాలి ప్రత్యేకించి బంధం చర్ల రోడ్డు అంబేద్కర్ సెంటర్ వద్ద నుండి సినిమా హాల్ సెంటర్ వరకు వెంటనే మరమ్మత్తులు చేపించాలి,వరద నీటి కోసం డ్రైనేజీ వ్యవస్థ నిర్మించాలి ప్రజల కష్టాలు తీర్చాలి గ్రీన్ ఫీల్డ్ హైవే జాతీయ రహదారిలో టీ నర్సాపురం వద్ద లూప్ లైన్ లేదా సర్వీస్ రోడ్డు ఇవ్వాలి, రైతుల తోటల్లోకి రహదారి సౌకర్యం కల్పించాలి,చింతలపూడి టీ నర్సాపురం రోడ్డుతో పాటు, బంధం చర్ల,గండిగూడెం, మక్కినవారిగూడెం,జీలుగుమిల్లి, అప్పలరాజు గూడెం, ప్రధాన రోడ్లు వెంటనే మరమ్మతులు చేయాలి, టీ నర్సాపురం మండల పరిధిలోని అంతర్గత రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి,టీ నర్సాపురంలో ఇంకా మిగిలి ఉన్న డ్రైనేజీ పనులు పూర్తి చేయాలి గండిగూడెంలో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలి,టీ నర్సాపురం మండల కేంద్రం ఎర్ర చెరువు ప్రాంతం ముంపుకు సంబంధించి గండి చెరువు వరదను చాకిరేవు చెరువులోకి మళ్ళించాలి,టీ నర్సాపురం హోమియో వైద్యశాలకు భవన నిర్మాణానికి స్థలం కేటాయింపు తో పాటు భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలి, వ్యవసాయ,రైతుల అవసరాలు రీత్యా బండి రేవు వద్ద ఎర్రకాలువపై బ్రిడ్జి నిర్మించాలి,పెద్ద చెరువు (ఎన్ వి సాగర్) ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని పాషా కోరారు. ఈ కార్యక్రమం సమన్వయకర్తలుగా వ్యవహరించిన టిడిపి మండల నాయకులు నాయుడు రామకృష్ణ గౌడ్, జయ్యవరపు శ్రీరామమూర్తి, నల్లూరి చలపతిరావు,జోను బోయిన సోంబాబు,జనసేన నాయకులు అడపా నాగరాజు, ఇతర నాయకులకు,పాత్రికేయులు పసుమర్తి రాము, నందికొండ రామకృష్ణ,ఇతర పాత్రికేయులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పెద్దిన సత్యనారాయణ, పెద్దిన సురేష్,కాసినేని వెంకటరావు,బొంతు మురళి, దాసరి చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ ఛైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే మద్దిపాటి



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** మండలంలోని తిరుమలంపాలెం సొసైటీ ఛైర్మన్గా నియమితులైన మాసిరెడ్డి శ్రీహరి గంగాధరరావు ప్రమాణస్వీకారోత్సవాన్ని శుక్రవారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రమాణ స్వీకారం చేయించారు.

ఛైర్మన్ మాట్లాడుతూ రైతులందరికీ అందుబాటులో ఉంటూ పెద్దలు సూచనలు సలహాలు పాటిస్తూ సొసైటీని అభివృద్ధి పథంలో నడుపుతాను అని అన్నారు. ఈ క్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లంక సత్యనారాయణ, సొసైటీ ఛైర్మన్లు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమానికి కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం





**– జాతీయ జెండాను ఎగురవేసిన ఎంపి మహేష్,ఎమ్మెల్యే బాలరాజు**

**టి.నరసాపురం,మేజర్ న్యూస్:** ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అన్నారు. టి.నరసాపురం మండలం బొర్రంపాలెం ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ట్రైకర్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు,జిల్లా పరిషత్ ఛైర్మన్ గంటా పద్మశ్రీతో కలిసి పాల్గొన్నారు. జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం వారు మాట్లాడుతూ పలువురు జాతీయ నాయకులు త్యాగంతో స్వాతంత్ర్యం వచ్చిందని గుర్తు చేశారు. అనంతరం వారు వెలగపాడు పంచాయతీ లోనీసే రహదారులను ప్రారంభించారు. ఈసందర్భంగా స్థానిక మల్లు కుంట సొసైటీ అధ్యక్షుడు శీలం సాయి వినయ్ వారిని గజమాలతో సత్కరించారు. అనంతరం తిరుమలదేవిపేటలో ఇటీవల పేసిన బోరును, అప్పలరాజుగూడెంలో స్మశాన వాటికను,కేతవరంలో పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీల విగ్రహాన్ని ప్రారంభించారు. టి.నరసాపురంలో ఇటీవల మృతి చెందిన టిడిపి నాయకులు సందేపూడి సాయి, గుడ్లపల్లిలో బొంతు సత్యనారాయణ తల్లి మృతి చెందడంతో ఆయన కుటుంబాలను పరామర్శించారు.

అనంతరం టీ.నర్సాపురం కొల్లి మురళీకృష్ణ ఇంటి వద్ద సూపర్ సిక్స్ అమలపై నాయకులతో చర్చించినారు ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శులు శీలం వెంకటేశ్వరరావు, జయవరపు శ్రీరామమూర్తి,మండల అధ్యక్షుడు రామకృష్ణగౌడ్,జనసేన మండల అధ్యక్షుడు అడపా నాగరాజు, గడ్డమడుగు రవికుమార్,పారేపల్లి రామారావు,నల్లూరి చలపతిరావు,వెలిది నాగబాబు, జోనుబోయన సోంబాబు, పెద్దిన సత్యనారాయణ,కాసనేని వెంకట్రావు, చింతలపూడి నవీన్ కుమార్, పాలిటి సత్యనారాయణ, సర్పంచిలు వెంకటేశ్వరమ్మ, జలపాలు, అధికారులు తోపాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వాగ్దానాల అమలులో భాగంగా స్త్రీ శక్తి ఉచిత బస్సు

**- ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ**



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో కూటమి పార్టీలు చేసిన వాగ్దానాలు అమలులో స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు అంకితం అని మాజీ మంత్రి,ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు.శుక్రవారం సాయంత్రం మండలం లోని మార్టేరు సెంటర్ లో మహిళలకు ఉచిత బస్సు సర్వీస్ ను ఆయన ప్రారంభించారు.మార్టేరు నుండి సత్యవరం, కొయ్యేటిపాడు తదితర గ్రామాలకు బస్ నడిపారు.కోడేరు రోడ్డులో వేసిన వేదిక పై జరిగిన సభలో ఎమ్మెల్యే పితాని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంసూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తూ, ప్రజలతో మమేకం అవుతుందని అన్నారు.మన దేశం ప్రగతికి అక్కసుతో అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ ప్రవర్తన శోచనీయం అన్నారు. రాష్ట్రం అంతటా స్త్రీ శక్తి బస్ సర్వీసెస్ ద్వారా మహిళలు ప్రయాణం చేయవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో పెనుగొండ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ బడేటి బ్రహ్మాజీ, ఆచంట జెడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు, కూటమి నాయకులు వెలగల బుల్లి రామిరెడ్డి, గూడూరి మురళీ మోహన్, చింతపల్లి రామకృష్ణ,కండి బోయిన శ్రీనివాస్,వీరవల్లి రాంబాబు, వీరవల్లి సత్యనారాయణ, కర్రి అచ్యుత్ రామా రెడ్డి,కోయ వెంకట కార్తీక్, తహసీల్దార్ వై.రవికుమార్, డ్వాక్రా పి.డి.పి.పద్మ, ఐసీడిఎస్ ఎ.కృష్ణ కుమారి,తణుకు ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ జి.మురళీ తదితరులతో పాటు ఆచంట నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

**- మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే రాధాకృష్ణ**



**తణుకు,మేజర్ న్యూస్ :** ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఇప్పటికే అయిదు హామీలను అమలు చేసినట్లు చెప్పారు. తణుకులో ఉచిత మహిళా బస్సు ప్రయాణాన్ని ఎమ్మెల్యే రాధాకృష్ణ ప్రారంభించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండు ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రానికి ఆర్థిక భారం అయినప్పటికీ మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలనే ఉద్దేశంతో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కారణంగా ప్రభుత్వంపై నెలకు రూ.162 కోట్లు భారం పడుతుండగా ఏడాదికి రూ. 1942 కోట్లు అదనపు భారం పడుతుందన్నారు. ఈ పథకంలో మహిళలు ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు చూపించి జీరో టికెట్టు పొందవచ్చన్నారు.రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణం చేసే సౌకర్యం ప్రభుత్వం కల్పించిందన్నారు.ఈ పథకంలో తణుకు ఆర్టీసీ డిపో పరిధిలో మొత్తం 61 బస్సుల ద్వారా మహిళలు 16 రూట్లలో ఉచిత బస్సు ప్రయాణం పొందవచ్చని చెప్పారు. అనంతరం మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ఎమ్మెల్యే రాధాకృష్ణ ప్రయాణించి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలతో పాటు ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఆర్ఎస్సార్ మాస్టార్‌కు సన్మానం





ఏలూరు,మేజర్‌న్యూస్: జలవనరుల శాఖలోని విజిలెన్స్,ఎంక్వైరీస్ అండ్ క్వాలిటీ కంట్రోల్ సర్కిల్ ధవలేశ్వరం పరిధిలో ఉన్న ఏలూరు జిల్లా కార్యాలయంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా శాసనమండలి మాజీ సభ్యులు, ప్రముఖ సంఘ సేవకులు ఆర్ఎస్ఆర్ మాస్టర్ హాజరయ్యారు. ప్రత్యేక ముఖ్య అతిధులుగా విశ్రాంత తహసిల్దార్ గుబ్బల నాగేశ్వరరావు,ప్రముఖ జర్నలిస్ట్ కె.బాలశౌరి,విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ద్రోణాదుల శ్రీనివాసరావు హాజరై,మాట్లాడుతూ స్వతంత్ర దినోత్సవం గొప్పతనాన్ని నేటి తరాలు భవిష్యత్ తరాలకు తెలియజేసే విధంగా కార్యక్రమాలు ఉండాలన్నారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సబ్ డివిజన్ కార్యాలయ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జాతీయ జెండా గొప్పదనాన్ని వివరించి ,జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య కు నివాళులర్పించారు.జల వనరుల శాఖకు చెందిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ మేరీ ప్రిసిల్లా , మాధవరావు, ప్రభు తేజ, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్లతో పాటు సామాజిక వేత్తలైన పెరియార్ ,దేవరపల్లి రత్నబాబు, దేవరకొండ లలిత,అల్లం రాధా కృష్ణ కుమారి, కట్ట నాగమణి, కొమ్మోజు శ్రీనివాస్, బొబ్బిలి నటరాజు,నాగసౌజన్య , వెంకన్న, చెస్ ఛాంపియన్ దేవరకొండ ఎల్.వి. విజ్ఞాన్ భరత్,ఆనంద్ శ్రీదేవి , సీనియర్ జర్నలిస్టు యర్రా జానకి దాస్ తదితరులు పాల్గొన్నారు. వేడుకలు అనంతరం ఆర్ఎస్ఆర్ మాస్టారినీ జలవనరులశాఖ అధికారులు, సామాజికవేత్తలు సన్మానించారు.

# అమరుల ప్రాణత్యాగమే నేటి స్వాతంత్ర ఫలం




**యలమంచిలి, మేజర్‌న్యూస్:** ఆనాటి అమరవీరుల ప్రాణత్యాగమే నేటి స్వాతంత్ర్య దినోత్సవ ఫలం అని ఎంపీపీ ఇనుకొండ ధనలక్ష్మి అన్నారు.79వ స్వాతంత్ర వేడుకలను శుక్రవారం యలమంచిలి మండలంలో వాడవాడల ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ ధనలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. చించినాడలో సీనియర్ సిపిఎం నాయకులు కేతా సూర్యారావు జాతీయ పతాకా న్ని ఆవిష్కరించి మాట్లాడుతూఈ దేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అయినప్పటికీ ఆనాటి మహనీయులు కన్న కలలు నెరవేరలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేకవిధానాలను అవలంబిస్తున్నాయని విమర్శించారు. మండల కార్యదర్శి కానేటి బాలరాజు మాట్లాడుతూ నేడు దేశ సంపదను బడా భూస్వాములకు కట్టబెట్టేందుకే య త్నాలు చేస్తున్నారు. కార్పొరేట్లకు తొత్తు లుగా వ్యవహరిస్తూ దేశాన్ని ముక్కలు చేసే ఆలోచనలు మానుకోవాలని హితవు పలికారు. అభ్యుదయ వాదులు ఎవరైనా ప్రశ్నిస్తే వారు దేశద్రోహులను ముద్ర వేసి జై లకు పంపించి భయపెడుతున్నారు. ప్రజల పక్షాన మాట్లాడుతున్న వారందరినీ దేశద్రోహులుగా ముద్ర వేయడం అన్యాయమన్నారు ఈ కార్యక్రమంలోమురాల రాజేష్, మల్లుల పుల్లారావు బాతి రెడ్డి జార్జి, రుద్రరాజు చిన్న వర్మ, దేవ సుధాకర్ గుబ్బల చక్రపాణి, గొల్ల ఏడుకొండల శ్రీనివాస్, మాచవరపు సుబ్బారావు, ఎస్ భాస్కరరావు, వి. రమేష్ డి విజయ్ పి వెంకటస్వామి, బి భాస్కర్ ఎమ్. ఆంజనేయులు, టి.శివాజీ,ఎమ్ జయశంకర్ టి ఉదయ్ లూథర్ బాబు, గుబ్బల సత్యనారాయణ ఐద్వానాయకులు ఎస్. జయప్రభ, జి. ప్రశాంతి బి. సుగుణ జయశ్రీ, జి. విజయకుమారి, తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవకు ప్రజలు అంకితం కావాలి

### బల్లిపాడు సొసైటీ అధ్యక్షులు విత్తంశెట్టి సత్తిబాబు





**అత్తిలి,మేజర్‌న్యూస్ :** ప్రజలంతా దేశభక్తి కలిగి సమాజ సేవకు ముందుకు రావాలని బల్లిపాడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్ పర్సన్ విత్తంశెట్టి వెంకట సత్యనారాయణ (సత్తిబాబు)అన్నారు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో అయన పాల్గొని జాతీయ పతకాన్ని ఎగురవేశారు.సత్తిబాబు మాట్లాడుతూ పంచాయతీకి గతంలోస్వచ్ఛ భారత్ అభియాన్ ద్వారా ట్రాక్టర్ మంజూరయ్యిందని తెలిపారు. దీనికి ట్రాక్ అవసరం అని ప్రజలు పంచాయతీ సిబ్బంది కోరగా సొసైటీ 2 లక్షల రూపాయిలతో ట్రాక్ కొంనుగోలు చేసినట్లు చెప్పారు. దీనిని పంచాయతీ కార్యదర్శి మనోజ్ కు అందజేసినట్లు చెప్పారు.కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి పి. కృష్ణ శాస్త్రి, ఎంపీటీసీ సభ్యులు ప్రగఢ నాగేశ్వరావు,సొసైటీ సభ్యులు అరిగెల నరేష్, ప్రగడ శ్రీను, జనసేన, ముత్యాల నాగేశ్వరావు, గారపాటి అశోక్, గారపాటి ధర్మయ్య, గారపాటి బాబ్జి, వంటకుల శ్రీను, పి. నరేష్, కాళ్ళ గోవింద్ కుమార్, తోట గణేష్ జనసేన, దాసం అదియ్య, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి కళ్యాణ మండపంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్ : తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం వద్ద జండా వందనం చేసి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి వందన సమర్పణ చేసిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొర్లేపర రాము. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుండి ఎన్నో కష్టాలు పడి భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చుకొని ఇప్పటికీ 78 సంవత్సరాలు పూర్తయినదని, ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయని తెలియజేశారు. కార్యదర్శి నున్న సుందర్రావు మాట్లాడుతూ అలనాటి నాయకులు సూచించిన మార్గాన్ని మర్చిపోకుండా నడుచుకోవాలని తెలియజేశారు.

కోశాధికారి భోగవల్లి రమేష్ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పద్మనాభం మురళి మాట్లాడుతూ రాష్ట్రం సమస్యల్లో ఉన్నప్పటికీ అనేక విధాలుగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కూటమి నాయకులు కష్టపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు పసుమర్తి అనిల్, శ్రీధర్ గుప్తా, ఆర్యవైశ్య సంఘం డైరెక్టర్లు ఆలపాటి సత్యనారాయణ, పులవర్తి మల్లికార్జున, పలివెల ఏకాంబరం ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# సిక్స్ ప్యాక్‌లో అనుకున్నది సాధించిన సీఎం చంద్రబాబు

### విప్ బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన సిక్స్ ప్యాక్ హామీలు నేటితో పరిపూర్ణంగా సాధించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు దక్కుతుందని రాష్ట్ర విప్, బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మహిళలకు ఉచిత బస్సు "స్త్రీ శక్తి" పథకాన్ని విజయవాడ లో ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేయుచున్నారు. ఈ సందర్భంగా తాడేపల్లిగూడెం ఆర్టీసీ కాంప్లెక్స్ నందు "స్త్రీ శక్తి" పథకాన్ని బొలిశెట్టి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భవన కార్మికుల శాఖ చైర్మన్ వలవల బాబ్జి బిజెపి కన్వీనర్ ఈతకోట తాతాజీ పాల్గొన్నారు.ఈకార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన "స్త్రీ శక్తి" పథకం అమలు చేయడానికి కోట్ల రూపాయల వ్యయం ఖర్చు అవుతుందని, అయినప్పటికీ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నిలబెట్టుకున్నారు అన్నారు. వైసిపి పాలకుల ధన దాహానికి ప్రజలు వారికి ఓటు ద్వారా బుద్ధి చెప్పారని అన్నారు. ఇప్పటికే ఆర్టీసీ నష్టాల్లో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు తాడేపల్లిగూడెం డివిజన్ నుండి 56 బస్సులు ఉచితంగా ప్రయాణం చేసే అవకాశం కల్పించడం హర్షనీయం అన్నారు. ఆటో కార్మికులు తనను ఇప్పటికే రోడ్ల గురించి విన్నపం అందించాలని అతి త్వరలో రోడ్లు పునరుద్ధరణకు కాంట్రాక్టర్లచే పనులు చేయించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకుల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ద్వారా విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



**ఉండి,మేజర్‌న్యూస్ :** విద్య పట్ల ఆసక్తి పెంచుకొని 10 ఫలితాల్లో అద్భుతమైన విజ యాలు సాధించిన విద్యార్థులు అభినంద నీయులని ఉండి లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గాదిరాజు రంగరాజు అన్నారు.79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉండి మండలం కోలమూరు హైస్కూల్లో ఉండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టెన్త్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారం, నగదు బహుమతి, ప్రశంస పత్రం అందించి వారిని సత్కరించారు.ఈ సందర్భంగా జరిగిన సభకు పాఠశాల హెచ్ ఎం విజయ భాస్కర్ అధ్యక్షత వహించారు. క్లబ్ అడ్మినిస్ట్రేటర్, దాత రుద్రరాజు నరసరాజు,క్లబ్ కార్యదర్శి పెన్మెత్స రంగ ప్రసాద రాజు మాట్లాడుతూ విద్య ఆవశ్యకతను గుర్తించాలి అన్నారు. సెకండ్ వైస్ ప్రెసిడెంట్, ముదునూరి శివరామరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమలో సత్తి బ్రహ్మారెడ్డి, భూపతి రాజు హరనాధరాజు, పూస పాటి వెంకట రామరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముదినేపల్లిలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా





**ముదినేపల్లి,మేజర్‌న్యూస్:** ముదినేపల్లి మండలంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని మండల పరిషత్ ప్రాంగణంలో ఎంపీపీరామిశెట్టి సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.డిప్యూటీ ఎంపీడీవో అశోక్ , ఎంఈఓ నరేష్ కుమార్ , వడాలి గ్రామసచివాలయం , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కైకలూరు నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహరావు, సర్పంచ్ మరీదు సర్పంచ్ మరీదు దుర్గాశ్రీ హనుమంతు, హెచ్ఎం ప్రభుదాస్ , కార్యదర్శి వై శ్యాంసుందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.శ్రీహరిపురం గ్రామ సచివాలయంలో వార్డు సభ్యులతో కలిసి సర్పంచ్ పరసా విశ్వేశ్వరరావు పాల్గొని జండా ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్లో ఎస్సై వివిఎస్ వీరభద్రరావు , రెవెన్యూ కార్యాలయంలో తాహసిల్దార్ ఎస్.కె లతీఫ్ పాషా, సబ్ రిజిస్టర్ సిహెచ్ రజిత , ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలల్లో, ప్రతి గ్రామ సచివాలయాల్లో సర్పంచులు జాతీయ జెండాను పరిష్కరించి స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను మననం చేసుకున్నారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు , స్వీట్లు పంచారు.


# 40 సంవత్సరాల తర్వాత మక్కినవారిగూడెం రోడ్డుకు మోక్షం

**– ఎంపీ పుట్టా మహేష్ ,ఎమ్మెల్యే బాలరాజు వెల్లడి**



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** 40 సంవత్సరాల తర్వాత జీలుగుమిల్లి – మక్కినవారిగూడెం రహదారికి మోక్షం లభించిందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. మూడు కోట్ల నిర్మించే బీటీ రోడ్డు నిర్మాణానికి శాసనసభ్యులు చిర్రి బాలరాజు తో కలిసి శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ తాను ఈ రహదారిలో అనేకసార్లు ప్రయాణం చేశానని 40 సంవత్సరాల తర్వాత కూటమి ప్రభుత్వంలో రోడ్డుకు మోక్షం కలిగిందని అన్నారు. రహదారుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే 57 కోట్లతో రహదారుల నిర్మాణం చేపట్టామని ఇంకా చాలా రోడ్లు నిర్మాణం చేపట్టాల్సి ఉందని అన్నారు. పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజుతో కలిసి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు. పోలవరం నియోజకవర్గం అంటే తనకు ప్రత్యేక అభిమానమని ఎంతో ఉత్సాహంగా ఉండే చిర్రి బాలరాజుతో కలిసి పనిచేయడం సంతోషమని అన్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంతంలో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ నాయకులు జీలుగుమిల్లి మండల అధ్యక్షులు పసుపులేటి రాము సంకవల్లి సాయి ఉండవల్లి సోమసుందరం నాలి శ్రీనివాస్ సర్పంచ్ చిర్రి జగదాంబ కొప్పుల సత్యనారాయణ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సరిహద్దు వివాదంపై ఘర్షణ : ఒకరు మృతి





**నూజివీడు, మేజర్ న్యూస్ :** నివేశన స్థలం సరిహద్దు విషయంలో నెలకొన్న వివాదం నేపథ్యంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన నూజివీడు మండలం జంగం గూడెం గ్రామంలో చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం జంగం కూడా గ్రామానికి చెందిన తొమండ్రు ఏసేబు మల్లెపుడి దేవసహాయం ల మధ్య స్థల వివాదం నెలకొంది ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం తొమ్మండ్రు ఏసేబుపై మల్లిపూడి దేవస్థానం అని భార్య సువార్త లు గడ్డ పలుకుతో దాడి చేయగా అపస్మారక స్థితికి చేరిన ఏసేబు సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న రూరల్ ఎస్సై జ్యోతిబసు ఇతర పోలీస్ సిబ్బంది మృతదేహాన్ని స్వాధీనపరుచుకుని పోస్టుమార్టం నిమిత్తం నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించారు. నిందితుడు దేవ సహాయం అతని భార్య సువార్త ను అదుపులోకి తీసుకుని నూజివీడు రూరల్ సీఐ రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## టిడిపి కార్యకర్త ప్రతాప్ కుటుంబానికి 'కాపా' చేయూత



**నూజివీడు, మేజర్ న్యూస్:** నూజివీడు మండలం ముక్కొల్లు పాడు గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ కార్యకర్త వంగేటి ప్రతాప్ గత నెల 21వ తేదిన జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణిం చడంతో ఆ కుటుంబానికి నియోజ కవర్గం తెలుగుదేశం నాయకులు మార్కెటింగ్ కమిటి మాజీ చైర్మన్ రావిచర్ల సర్పంచ్ కాపా శ్రీనివాసరావు శుక్రవారం ఆర్థిక సహాయం అందచేసారు. పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో ప్రతాప్ భార్య, ముగ్గురు పిల్లలకు 50వేలు రూపాయిలు నగదు అందచేసారు. ప్రతాప్ కుటుంబం పరిస్థితి మంత్రి పార్థసారథి దృష్టికి తీసుకు వెళ్ళి పిల్లలను హాస్టల్ లో చర్పించే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.ప్రతాప్ కుటుంబాన్ని అన్నివేళలా అండగా ఉంటామన్నారు.

## తీసుకున్న డబ్బు చెల్లించలేదని మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య



కొయ్యలగూడెం,రూరల్ మేజర్న్యూస్ : మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కొయ్యలగూడెం మండలం కన్నాపురం గ్రామంలో చోటు చేసుకుంది. ఫిర్యాదుదారుడైన మృతుని పెద్ద అన్నయ్య చెప్పిన కథనం ప్రకారం గ్రామానికి చెందిన మజ్జి నరసింహారావు (40) మృతుడు స్థానికంగా ఉంటూ మోటార్ సైకిల్ మెకానిక్ పని చేస్తూ కుటుంబ జీవనాన్ని సాగించేవాడు.

మృతుడికి ఇద్దరు సంతానం. మృతుడైనటువంటి నరసింహారావు దగ్గర గ్రామంలో కొంతమంది వ్యక్తులకు నగదును ఇవ్వగా తీసుకున్న నగదును మరల గడువు ముగిసిన తరువాత ఆ వ్యక్తులు నగదు చెల్లించకపో వడంతో ఆర్థిక ఇబ్బందులకు గురై మనస్తాపం చెంది గ్రామంలో ఉన్న పొలంలో నేల నూతిలోకి దూకి శు క్రవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన జరగడం తో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం తెలుసుకున్న ఎస్సై.చంద్రశేఖర్ సంఘటన స్థలానికి సిబ్బందితో చేరుకుని కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ప్రతాప్ కుటుంబానికి 'కాపా' చేయూత



**నూజివీడు, మేజర్ న్యూస్:** నూజివీడు మండలం ముక్కొల్లుపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త వంగేటి ప్రతాప్ గత నెల 21వ తేదిన జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఆ కుటుంబానికి నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు మార్కెటింగ్ కమిటి మాజీ చైర్మన్ రావిచర్ల సర్పంచ్ కాపా శ్రీనివాసరావు శుక్రవారం ఆర్థిక సహాయం అందచేసారు. పట్టణంలోని ఎన్టీఆర్ భవన్లో ప్రతాప్ భార్య, ముగ్గురు పిల్లలకు 50000 నగదు అందచేసారు. ప్రతాప్ కుటుంబం పరిస్థితి మంత్రి పార్థసారథి దృష్టికి తీసుకు వెళ్ళి పిల్లలను హాస్టల్ లో చర్పించే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.ప్రతాప్ కుటుంబాన్ని అన్నివేళలా అండగా ఉంటామన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల



కొయ్యలగూడెం రూరల్,మేజర్న్యూస్ : స్వాతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నందు జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కార్యదర్శి యు.మోహన్ రావు మాట్లాడుతూ భారతదేశం వందలఏళ్ల బ్రిటిష్ బానిసత్వం నుంచి భారతదేశ విడుదల పొందిందని అన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చేందుకు జరిగిన అనేకమైన పోరాటాలలో ఎందరో దేశభక్తులు పాల్గొని. భారతీయ స్వాతంత్ర పోరాటాల ఫలంగానూ దేశానికి 1947 ఆగస్టు 14న అర్ధరాత్రి సమయంలో స్వాతంత్ర్యం వచ్చిందని తెలియజేశారు. ఆగస్టు 15 విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు ఎం.హేమ సాయి,ఎల్. సంధ్యారాణి సూపర్వైజర్లు ,సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ పోలీస్ అధికారిగా సీఐ బోణం ఆది ప్రసాద్





**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:**పశ్చిమగోదావరి జిల్లా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లాకు వచ్చిన అనతి కాలంలోనే అనేకమైన కేసులను చేధించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూంమంత్రి చే రెండు సార్లు ప్రశంసలు అందుకున్న ఆది ప్రసాద్ కు ఉత్తమ పోలీస్ అధికారిగా అవార్డు దక్కింది. ఈ అవార్డును జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ నయీమ్ అస్మి, మంత్రి నిమ్మల రామానాయుడు వారికి అవార్డును ప్రధానం చేశారు. వీరితో పాటుగా తాడేపల్లిగూడెం పట్టణ ఎస్ఐ నాగరాజు,ఎస్సై ఆదినారాయణ, మహిళా ఎస్సై ఉమాదేవి ఉత్తమ పోలీసు అధికారులుగా అవార్డులను అందుకున్నారు.

# మార్టేరులో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**– అమెరికా అధ్యక్షుడు ట్రంప్పై పితాని సత్యనారాయణ విమర్శలు**



**పెనుమంట్ర,మేజర్న్యూస్ :** మార్టేరు సెంటర్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం జాతీయ పతాక ఆవిష్కరణతో ఉత్సాహభరితంగా జరిగాయి. ప్రధాన అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, జాతీయ పతాకాన్ని ఎగురవేసి, స్వాతంత్ర్య సమరయోధులకు గౌరవాంజలి అర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, యువతరానికి దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ అంశాలపై స్పందించిన పితాని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలను తీవ్రంగా విమర్శించారు. ప్రపంచ శాంతి,ఆర్థిక స్థిరత్వానికి ప్రతికూలంగా ఉన్న నిర్ణయాలు తీసుకుంటూ, అనేక దేశాల ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. నాయకత్వం అనేది ప్రజల సంక్షేమం, దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలకే పరిమితం కావాలని పితాని స్పష్టం చేశారు. ప్రపంచ దేశాల్లో భారతదేశం అగ్రగామిగా నిలుస్తుందని పితాని అన్నారు.కార్యక్రమంలో మార్టేరు పంచ గ్రామాల కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థిని విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని, ఉపాధ్యాయులు,దేశభక్తి నినాదాలతో వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## వీఆర్ఏ రాజుకు మంత్రి,కలెక్టర్చే ప్రశంసా పత్రం



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని మల్లవరం గ్రామ రెవిన్యూ సహాయకుడిగా పనిచేస్తున్న అమలాపురం రాజుకు భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రశంసా పత్రం అందించారు. 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా భీమవరంలో జరిగిన కార్యక్రమంలో విధి నిర్వహణలో అంకితభావంతో పని చేస్తున్నందుకు ఈ ప్రశంసా పత్రాన్ని అందించారు.

# స్త్రీ శక్తీ పథకం విజయవంతంగా అమలు జరగాలి

**– శ్రీస్వామివారిని దర్శించి కోరుకున్న మంత్రి పార్థసారధి**



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి శుక్రవారం ద్వారకాతిరుమలలో శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. మంత్రికి దేవాలయ అర్చకులు,పాలకమండలి ప్రతినిధులు ఆలయ మర్యాదలతో మంత్రికి స్వాగతం పలికారు. అర్చకులు ఆలయంలో మంత్రికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆశీర్వచన మండపంలో వేద పండితులు మంత్రికి వేదం ఆశీర్వచనం చేశారు.అనంతరం ఆలయ ఈఓ మంత్రికి స్వామివారి ప్రసాదం,స్వామివారి చిత్రపటం అందించి దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో సూపర్ సిక్స్‌లో భాగంగా శుక్రవారం ప్రారంభించిన మహిళలకు ఉచిత బస్సు స్త్రీ శక్తీ పథకం పూర్తిగా విజయవంతం కావాలని నిండు మనసుతో స్వామిని ప్రార్ధించానని మంత్రి చెప్పారు.మహిళలకు ఉచిత బస్సు పథకంలో అందుబాటులోకి రావడంతో సురక్షితమైన ప్రయాణ సౌకర్యం కలుగుతుందన్నారు.

## సిబిఐ అధికారి బండి పెద్దిరాజుకు రాష్ట్రపతి పోలీసు పతకం



**పాలకోడెరు, మేజర్ న్యూస్:** న్యూడిల్లీలో కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ ప్రధాన కార్యాలయం సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డివిజన్‌లో పనిచేస్తున్న అదనపు పోలీసు సూపరింటెండెంట్ (ఏఎస్‌పి ) బండి పెద్దిరాజుకు 2025 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయన చేసిన విశిష్ట సేవలకు రాష్ట్రపతి పోలీసు పతకం లభించింది. పెద్దిరాజు ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లాలో శృంగవృక్షం (బంటుమిల్లి) గ్రామానికీ చెందినవారు. ఆయన 1993లో సిబిఐలో కానిస్టేబుల్‌గా చేరారు. ఇప్పటివరకు, ఆయన 150 పైబడి రివార్డ్స్ అందుకున్నారు. 2008లో ఇండియా ఉత్తమ దర్యాప్తు అధికారిగా గోల్డ్ మెడల్,2017లోఇండియన్ పోలీస్ మెడల్ – ఐపిఎం,2014, 2018లో రెండుసార్లు అత్యుత్తమ దర్యాప్తు అధికారి అవార్డులు,2019లో 'డేటా సెక్యూరిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అవార్డు– ఇండియా సైబర్ కాప్ ఆఫ్ ది ఇయర్' పొందారు.బంటుమిల్లి విద్యా ట్రస్ట్ పేరుతొ తన సొంత గ్రామంలో ఎనలేని సేవలు అందిస్తూ అందరికి ఆదర్శంగా నిలవడం గమనార్హం.సీబీఐలో 32 ఏళ్ల సర్వీసులో ఉన్న పెద్దిరాజు, 1997లో ఎస్ ఐ, 2003లో ఇన్‌స్పెక్టర్, 2016లో డిప్యూటీ ఎస్.పి.,2023లో అడిషనల్ ఎస్.పి.అయ్యారు.

రామర్ హెర్బల్ ఫ్యూయల్ కేసు, పరిటాల రవి హత్య కేసు, న్యాయవాది సతీష్ హత్య, అంతర్రాష్ట్ర నారాయణన్ హత్య కేసులను మద్రాస్ హైకోర్టు అప్పగించింది.ఎపి.హైకోర్టు న్యాయమూర్తులపై అసభ్యకరమైన సోషల్ మీడియా పోస్టుల కేసులు, బిట్స్ పిలానీ ఆన్‌లైన్ పరీక్ష కుంభకోణం, అంతర్జాతీయ ఆన్‌లైన్ పిల్లల లైంగిక వేధింపుల కేసు, మైక్రోసాఫ్ట్, అమెజాన్‌లను అనుకరిస్తూ అంతర్జాతీయ టెక్ సపోర్ట్ స్కామ్‌లు వంటి హై ప్రొఫైల్ కేసులను ఆయన దర్యాప్తు చేశారు. ఇటీవల, ఆయన నీట్ యూ.జి.2024 ప్రశ్నాపత్రం లీకేజ్ కేసులో చీఫ్ ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసర్‌గా పనిచేశారు. ఈ కేసులో 45 మంది నిందితులను అరెస్టు చేయడానికి, సమగ్ర ఛార్జిషీట్‌లను దాఖలు చేయడానికి దారితీశాయి.

## ఉచిత బస్సును ప్రారంభించిన నాయకర్, షరీఫ్, రామరాజు



నరసాపురం,మేజర్‌న్యూస్ : స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఫ్రీ బస్సు సర్వీసును శుక్రవారం ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజులు ప్రారంభించారు.


ఈ సందర్భంగా నాయకర్ నరసాపురం నుండి మొగల్తూరు వరకు బస్సు ను నడపారు. మధ్యమధ్యలో బస్సుని ఆపి మహిళా ప్రయాణికున్ని ఎక్కించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎన్నికల్లో ఇచ్చిన హామీలున్నింటిని ప్రభుత్వం అమలు చేసి తీరుతుందన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలనదే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ సుబ్బన్న రెడ్డి నియోజకవర్గ జనసేన,టిడిపి, బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఎంసిలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కొయ్యలగూడెం,రూరల్ మేజర్‌న్యూస్:** స్వాతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నందు జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కార్యదర్శి యు .మోహన్ రావు మాట్లాడుతూ భారతదేశం వందలఏళ్ల బ్రిటిష్ బానిసత్వం నుంచి భారతదేశ విడుదల పొందిందని అన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చేందుకు జరిగిన అనేకమైన పోరాటాలలో ఎందరో దేశభక్తులు పాల్గొని. భారతీయ స్వాతంత్ర పోరాటాల ఫలంగానూ దేశానికి 1947 ఆగస్టు 14 న అర్ధరాత్రి సమయంలో స్వాతంత్ర్యం వచ్చిందని తెలియజేశారు. ఆగస్టు 15 యొక్క విశిష్టతను తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు ఎం. హేమ సాయి, ఎల్. సంధ్యారాణి సూపర్వైజర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశంసా పత్రం అందుకున్న విఆర్ఏ షరీఫ్



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు జీలుగుమిల్లి తాసిల్దార్ కార్యాలయంలో వి ఆర్ ఎ షేక్ షరీఫ్ కు ప్రశంస పత్రాన్ని పొందారు.స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను జంగారెడ్డిగూడెం రెవెన్యూ డివిజనల్ అధికారి రమణ చేతుల మీదుగా శుక్రవారం ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా విఆర్ఏ షరీఫ్‌కు కార్యాలయ సిబ్బంది ప్రజా ప్రతినిధులు షరీఫ్ ను అభినందించారు.

## సొసైటీ బంకు వద్ద 79వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు



**ద్వారకాతిరుమల ,మేజర్‌న్యూస్:** శ్రీ వెంకటేశ్వర విశాల సహకార సంఘం పెట్రోల్ బంకు నందు 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకల ను ఘనముగా జరిపారు.సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాస్ సభ్యులు కలసి జండా ఆవిష్కరణ చేశారు. ఆయన మాట్లాడుతూ స్వతంత్రం అనేది అనేక త్యాగమూర్తులు త్యాగబలంని ఆయన అన్నారు. ఈ క్రమంలో మండల నాయకులు సొసైటీ రైతులు పాల్గొన్నారు.

## ఎందరో మహానుభావుల త్యాగఫలమే స్వాతంత్రం



**కైకలూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలనాయకత్వంలో కైకలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బొడ్డు నోబుల్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నాలుగు మండలాల అధ్యక్షులు,పార్టీ కార్యకర్తలు స్కూల్ విద్యార్థులతో కలిసి ఎన్జీవో కాలనీలో ఆయన నివాసం వద్ద మువ్వన్నెల తివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ గీతాన్ని ఆలపించి సెల్యూట్ చేసిన అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా బొడ్డు నోబుల్ మాట్లాడుతూ జాతీయ జెండాను చూసి అందరం గర్వపడాలని మనకు స్వాతంత్రం రావడానికి ఎంతో మంది ప్రాణ త్యాగాలు చేశారని, ఈరోజు మనం అనుభవిస్తున్న స్వాతంత్రం ఎందరో మహానుభావుల త్యాగఫలమే అన్నారు. ఈ కార్యక్రమంలో కైకలూరు మండల అధ్యక్షుడు కోయల గడ్డ పుల్లయ్య, రెడ్డి, మరియు కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

# సీతానగరం సొసైటీతో రైతులకు ఎంతో మేలు

**– చైర్ పర్సన్‌గా ధర్మరావు ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే రోషన్**



**చింతలపూడి,మేజర్ న్యూస్:** చింతలపూడి మండలంలోని సీతానగరం గ్రామం లో సీతానగరం సొసైటీ చైర్ పర్సన్‌గా అది ధర్మరావు,పర్సన్స్ గా వినోద్ కుమార్,వీరాస్వామి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం,చేసి బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతానగరం సొసైటీ లాభాలలో ఉంది అని ఇంకా లాభాలలోకి తీసుకురావాలని తెలిపారు.రైతులకు అవసరం అయినా పెట్టుబడులకు రుణాలు, ఇచ్చిన సకాలంలో వసూల్ చేసి,సొసైటీ ని లాభాలలో ఉంచాలని తెలిపారు.రైతులకు, ఎరువులు,పురుగులు మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు. మహిళలు ఉచిత బస్సు ప్రయాణం ప్రభుత్వం ఈ రోజు నుండి అమలు చేస్తుంది అని అన్నారు. అదే విధంగా ఉచిత గ్యాస్ సిలిండర్, అన్నదాత సుఖిభావ, తల్లికి వందనం,వంటి సూపర్ సిక్స్ పథకాలు ప్రభుత్వం అమలు చేసిందని తెలిపారు. త్వరలోనే రోడ్లు వేస్తున్నామని, పూర్తి వేస్తామని తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధిలో రాజి పడే ప్రసక్తి లేదని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్బంగా సొసైటీ ఛైర్పర్సన్ ధర్మరావు మాట్లాడుతూ నాపై ఎమ్మెల్యే సొంగా రోషన్ ఉంచిన నమ్మకని నిలబెట్టుకొని, రైతులకు సకాలంలో రుణాలు ఇస్తూ,సొసైటీని అభివృద్ధి లోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ సందర్బంగా రైతులు కలవకొండ రాంబాబు 5,లక్షలు,వీరాస్వామి 2,లక్షలు పాల్ రాజు 25 వేలు ఫిక్సడ్ డిపాజిట్ చేశారు.